

శాసన సభ డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకుడు, బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గం కార్యదర్శి గుండె మోని అంజయ్య ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు తలారి మల్లేశ్, ఉపాధ్య క్షుడు యాదగిరి, సంఘం నాయకులు. – మహేశ్వరం, అక్టోబర్ 25

## బీఆర్‌ఎస్‌కే ప్రజల మద్దతు



మన్‌సాన్‌పల్లిలో బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మన్‌సాన్‌పల్లి ఇన్‌చార్జి మునగపాటి నవీన్, సర్పంచ్ కంది అరుణ రమేశ్

మహేశ్వరం, అక్టోబర్ 25: బీఆర్‌ఎస్‌కే ప్రజల మద్దతు ఉందని, పార్టీ గెలుపే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని బీఆర్‌ఎస్ పార్టీ మన్‌సాన్‌పల్లి ఇన్‌చార్జి మునగపాటి నవీన్ తెలిపారు. బుధవారం గ్రామంలో బూత్ కమిటీ ఇన్‌చార్జిలను గ్రామ సర్పంచ్ కంది అరుణ రమేశ్‌తో కలిసి నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో పార్టీని పటిష్టపరుస్తూ మంత్రి గెలుపునకు ప్రతి ఒక్కరూ కష్ట పడి పనిచేయాలని చెప్పారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కొనసాగించేందుకు మరోసారి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుర మోని నర్సింహ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రాఘువేందర్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, జాన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజుయాదవ్, రాఘవేందర్‌గౌడ్, రమేశ్‌యాదవ్, ఆంజనేయులు గౌడ్, సురేందర్‌గౌడ్, బాల్‌రాజ్‌గౌడ్, రాజురెడ్డి, పాండుయాదవ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అమ్మవారి శోభాయాత్ర



చంపాపేట డివిజన్ యాదగిరినగర్‌లో నిర్వహించిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పంచాంగ కర్త వేణుస్వామి, భక్తులు

చంపాపేట, అక్టోబర్ 25: శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా చంపాపేట డివిజన్ పరిధి యాదగిరినగర్ శ్రీరామ్ సేన యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బచ్చు జ్ఞానోత్తమ్ గప్తా ఆయన సతీమణి బచ్చు స్వాతి, ప్రధాన కార్యదర్శి మారమోని ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గమాత అమ్మవారికి నవరాత్రులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి మంగళవారం రాత్రి వైభవంగా అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. పంచాంగ కర్త వేణుస్వామి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కృష్ణ, సురేశ్, సంతోష్, శ్రావణ్‌కుమార్, సాయి, నాగరాజు, పవన్, వంశీ, త్రికాల్, వేధాంత్, రాజు, మహి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

### మంత్రి సబితాఇంద్రారెడ్డి



మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసిన బీఆర్‌ఎస్ ఆర్కేపురం డివిజన్ మహిళలు

ఆర్కేపురం, అక్టోబర్ 25 : ప్రజల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పరిపాలన సాగించారని మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. ఆర్కేపురం డివిజన్‌కు చెందిన పలువురు మహిళలు బీఆర్‌ఎస్ ఆర్కేపురం డివిజన్ మహిళా అధ్యక్షురాలు లిక్క ఊర్మిళారెడ్డి అధ్యక్షతన బీఆర్‌ఎస్ మహేశ్వరం నియోజకవర్గం మహిళా వర్కింగ్ అధ్యక్షురాలు పటేల్ సునీతారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పరిపాలనలో ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాయని చెప్పారు. కేసీఆర్ అంటే ప్రజలకు ఒక నమ్మకం, భరోసా అని, కారు జోరకు ప్రతిపక్షాలు బేజారు అవుతున్నాయన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో సీఎం కేసీఆర్‌కు అండగా నిలిచేందుకు కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసినంత అభివృద్ధి, గతంలో ఏ ప్రభుత్వమూ చేయలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజల సహకారంతో ఇచ్చిన 90శాతం హామీలను నెరవేర్చినట్లు తెలిపారు. మ్యానిఫెస్టోలోలేని పథకాలను అమలుచేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. కాంగ్రెస్ పార్టీకే వ్యారంటీ ముగిసిందని, ఆ పార్టీ గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలుచేయడంలేదని మంత్రి ప్రశ్నించారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఇప్పటికే సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. అనంతరం ఆర్కేపురం డివిజన్ బీఆర్‌ఎస్ మహిళలు మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి దసరా పండుగ శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవి, యాదమ్మ, సోని, శ్రీదేవి, అనురాధ, జయమ్మ, ఇందిర, సువార్తమ్మ, సైదా, రుకియా తదితరులు ఉన్నారు.

# అన్నింటా ఫస్టే

### పకడ్బందీ ప్రణాళికతో ఎన్నికల ప్రచారంలో అగ్రభాగాన బీఆర్‌ఎస్



మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మద్దతు ప్రకటిస్తున్న గిరిజన యువకులు. (ఫైల్)

కందుకూరు, అక్టోబర్ 25 : బీఆర్‌ఎస్ ప్రచార జోరు సాగిస్తున్నది. నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. సీఎం కేసీఆర్ అభ్యర్థిని ప్రకటించిన నాటి నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చిన అంశాలను ఇంటింటికీ తిరిగి వివరిస్తున్నారు. ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. పార్టీ క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఎంత జరిగిందో వివరిస్తున్నారు. విజయం సాధించడమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ పార్టీ పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తుంది. ఎన్నికల ప్రక్రియలో అన్నింటా అగ్రగామిగా నిలుస్తుంది. పగడ్బందీ ప్రణాళికతో ప్రతిపక్షాల అంచనాలను తలకిందులు చేస్తుంది. బీఆర్‌ఎస్ పార్టీకి తామే ప్రత్యామ్నాయం అంటూ ప్రగల్బాలు పలికే కాంగ్రెస్, పార్టీ ఇప్పటికి వరకు అభ్యర్థిని ప్రకటించలేదు. బీజేపీ పార్టీలో అభ్యర్థిని ప్రకటించినా అసమ్మతిరాగం వినిపిస్తుంది. రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డితో పాటు మరి కొంత మంది సీనియర్ నాయకులు అభ్యర్థి విషయంలో తమ అసమ్మతి గళం వినిపిస్తున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, పారిజాత నర్సింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డితో పాటు మరి కొంత మంది సీనియర్ నాయకుల పేర్లు వినిపిస్తున్నాయి. తమకు టికెట్ వస్తుంది అంటూ మేకపోతు గాంబీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ మాత్రం గ్రామాల వారీగా ఇన్‌చార్జిలను నియమించి.. సమావేశాలను నిర్వహించి పార్టీకి అనుకూలంగా మలుచుకుంటున్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఎన్నికల ప్రచారంలో ఎదుర్కోవడానికి ప్రతిపక్షాలకు సమాయత్తం అయ్యేలోపే ప్రజలను మంత్రి సబితా ఇంద్రారెడ్డి తమ వైపు తిప్పకొని మోజార్టీ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. పరిస్థితులను బట్టి చూస్తే బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి విజయం ఖాయమని స్పష్టం అవుతుంది.

### ప్రజల గుండెల్లో గులాబీ

- బీఆర్‌ఎస్‌కు చెక్కు చెదరని ప్రజాదరణ
- పార్టీ విజయానికి అభ్యర్థితో పాటు శ్రమిస్తున్న క్యాడర్
- ఖరారు కానీ కాంగ్రెస్ అభ్యర్థి
- బీజేపీ అభ్యర్థికి సీనియర్లు దూరం
- ప్రచారానికి ససేమిర అంటున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు

### మంత్రి సబితా ఇంద్రారెడ్డికి అండగా ఉంటాం



విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించడానికి యువకులు అండగా ఉంటారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి ఆమెను గెలిపిస్తాయి. గ్రామ గ్రామాన పర్యటించి ప్రతి పక్షాల ఆటలను సాగనివ్వం. యువకులు మంత్రికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు.

– ఐనవోలు శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షుడు

### షోషల్ మీడియా ద్వారా.. ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరిస్తాం



మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించడానికి కృషి చేస్తా. మంత్రి విజయమే లక్ష్యంగా పని చేస్తాం. సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ పథకాలను వివరిస్తాం. ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పి మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలుపు కోసం శ్రమ పడుతాం. నెల రోజుల పాటు మంత్రి సబితా ఇంద్రారెడ్డి విజయం కోసం కృషి చేస్తే 5సంవత్సరాల పాటు తమ కోసం పని చేస్తుంది. ఈ విషయాన్ని ప్రచారం చేస్తున్నాం.

– బొక్క దీక్షిత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్